

గృహ రుణాలపై అవగాహన

నెల్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిడ్కో గహాల పంపిణీ కోసం లబ్ధిదారులు స్వయంగా గహ రుణాలను పొందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్‌లోని ఎపిజె అబ్దుల్ కలామ్ సమావేశం మందిరంలో టిడ్కో విభాగం, నగర పాలక సంస్థ అధికారులు, మెప్మా విభాగం అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకంలో భాగంగా పేదలకు అందిస్తున్న గహాల పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. మెప్మా విభాగం అధికారులతో సమన్వ యం చేసుకుంటూ, లబ్ధిదారుల రుణాల మంజూరు ప్రక్రియకు ప్రత్యేక మేళాలు నిర్వహించాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ టి.పి.ఆర్.ఓ ప్రసాద్, హౌసింగ్ విభాగం అధికారులు సిద్ధిఖ్, సందీప్, మెప్మా విభాగం పి. డీ. రవీంద్ర ,సిబ్బంది టిడ్కో ఈ.ఈ, డీ.ఈ.ఈ. పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కమిషనర్

కౌలు రైతు రక్షణకే యాత్రలు

కౌలురైతుల చట్టాలను మార్పు చేయాలని, కౌలు రైతులకు మేలు జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తూ, ఆ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర జాతా ప్రారంభమైంది.జిల్లాలోని నెల్లూరు రూరల్ మండలం, పొట్టేపాళెం గ్రామంలో బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ లాంఛనంగా జీపు జాతాను ప్రారంభించారు. కౌలు రైతులు భారీగా హాజరయ్యారు. ఉదయం ప్రారంభమైన జీపు యాత్ర పెనుబల్లి, బుచ్చిరెడ్డిపాళెం, దామరమడుగు, ఇందుకూరుపేట, కోవూరు, యల్లాయపాళెం, కొడవలూరులోని యల్లాయపాళెం, విడవలూరు ప్రాంతాల్లో యాత్ర సాగింది. ప్రతిచోట కౌలు రైతులు పెద్దఎత్తున కదలివచ్చి జీపు యాత్రకు స్వాగతం పలికారు. రాష్ట్రంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రతిబింబేలా జీపునకు హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అన్ని ప్రాంతాల్లో రైతులు, కౌలు రైతులు దీనిని తిలకించారు. విడవలూరు తర్వాత జీపు జాతా జిల్లా దాటి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించింది.

ఘనంగా జీపు యాత్ర ప్రారంభం

కోవూరులో..

పొట్టేపాళెంలో జీపు జాతాను ప్రారంభిస్తున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ

ప్రజాశక్తి -నెల్లూరు/కోవూరు

కౌలురైతు రక్షణకే జీపు యాత్రలు ప్రారంభించామని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ అన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర జీపు జాత బుధవారం పొట్టేపాళెంలో లాంఛనంగా ప్రారంభమైన సందర్భంగా ఆయన మాట్లాడారు. బుచ్చిరెడ్డిపాళెం, దామరమడుగు, కోవూరు, ఇందుకూరుపేట, కొడవలూరులోని యల్లాయపాళెం, విడవలూరులో జీపు జాతా సాగింది. అన్ని సభల్లో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకష్ణ మాట్లాడారు. భూ యజమాని సంతకంతో పని లేకుండా గ్రామ సభలు ద్వారా కౌలు రైతులను గుర్తించి కార్డులు ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.25వేలు ఇవ్వాలని, భూమిలేని కౌలు రైతులకు ఓసి రైతులకు కౌలు భరోసా ఇవ్వాలన్నారు. దేవాలయ భూమి సాగు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నారు. పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వాలని, కనీస మద్దతు ధరపై రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి పంటలను కొనుగోలు చేయాలన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వ తరహాలో రుణ విముక్తి కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. 60 ఏళ్ల నిండిన కౌలు రైతులకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని, కౌలు రైతులను ఈ క్రాప్‌లో నమోదు చేసి ప్రభుత్వ రాయతీలు అన్నిటిని కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. ఈనెల 12వ తేదీ సీసీఎల్‌ఏ భూ పరిపాలన చీఫ్ కమిషనర్ రాయబారంలో కౌలు రైతులు పాల్గొనాలన్నారు. 11, 12 తేదీలలో కష్ణాజిల్లా తోటవల్లూరు, మంగళగిరి సీసీఎల్‌ఏ వద్ద జరుగుతున్న పాదయాత్రలో కౌలు రైతులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, నాయకులు గండవరపు శేషయ్య, గండవరపు బుజ్జయ్య, పెద్దన్న, షేక్ బాబు, విజయ్, జానకిరామ్, మణి, సురేంద్ర, సుబ్బారావు, కాలేషా, అప్రోచ్, హుమయున్ పాల్గొన్నారు.

ఇందుకూరుపేట

కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, గండవరపు శేషయ్య, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె చాన్‌బాషా, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, డివైఎఫ్ మండల అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి, వెంకయ్య, బుజ్జయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం

కార్యక్రమంలో. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, కౌలు రైతుసంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, గండవరపు శేషయ్య,ముత్యాల గురు నాధం, కౌలు రైతు సంఘం మండలకార్యదర్శి గరిక పాటి సురేష్, రైతు సంఘం నాయకులు కన్నయ్య, షేక్ జానీ బాషా, పోతంశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొడవలూరులో

కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, గండవరపు శేషయ్య పాల్గొన్నారు.

విడవలూరులో

జాతలో పాల్గొన్న కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, సిపిఎం నాయకులు విడవలూరు ఎంపీటీసీ కుడుముల మోహన్, నాయకులు బడుగు సుబ్బయ్య, మనోహర్, పంది అమర్, ఖాదర్ మస్తాన్, ఏడుకొండలు, రఘు రామయ్య, పాపయ్య, సుధాకర్, మండల పరిధిలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఇందుకూరుపేటలో..

బుచ్చిరెడ్డిపాలెంలో..

విడవలూరులో...

అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ

11న నిరసనలు తెలపాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రానికి ఏమాత్రం ప్రయోజనం కలిగించని కేంద్ర ంశాఖ హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ నెల 11వ తేదీ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా నిరసన తెలియజేయడానికి అందరూ కలిసిరావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చేసేందేమీ లేదన్నారు. ఘన విజయాలు తమ పరిపాలనలో సాధించామని చెప్పుకోవడానికి రాష్ట్రాలు పర్యటిస్తున్నారన్నారు. బిజెపి నేతలు ప్రజల చెవిలో పువ్వులు పెడితే, పెట్టించుకోవడానికి సిద్ధంగా లేరన్నారు. రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని ఆయన సవాల్ చేశారు. ప్రత్యేక హోదా విషయంలో మాట తప్పారన్నారు. ఇన్ని విధాలుగా రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు కూడా నిరసన తెలియజేయాలని కోరారు. పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలవకుండా అవమానించారన్నారు. బిజెపి పతనం కర్ణాటక ఎన్నికలతో ప్రారంభమైందన్నారు. బిజెపిని చూసి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. టిడిపి, వైసిపి రెండు పార్టీలు బిజెపికి అంటకాగు తున్నాయని విమర్శించారు. రామా యపట్నం పోర్టు విషయంలో ప్రభుత్వ విధానం సరికాదన్నారు. అసైన్డ్ భూములకు నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. పేదలకు ఒకసారి భూమి ఇస్తే అది వారిదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. చేవూరు, రావూరు గ్రామాల్లో అసైన్డ్ భూముల పేరుతో నష్టపరిహారం ఇవ్వకుండా ఎగ్గొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అసైన్డ్ భూములు అమ్ముకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చట్టంలో మతలబు ఉందన్నారు. బడాబాబులు, భూమాఫియాల కోసమే ఈ చట్టం చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని వైసిపి పాలిస్తుందా, బిజెపి పాలిస్తుందా అనేది అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో పేరుకు గిరిజన యూని వర్సిటీలు ఉన్నాయే కానీ, ఒక్కదానికి క్యాంపస్‌లు లేవన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్య పరిష్కారం నేటికి కాలేదన్నారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడ అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారం గురించి పట్టించుకోకుండా చంద్రబాబు, జగన్ ఢిల్లీ వెళ్లి బిజెపి నేతలను కలవడం ఏమిటని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు బిజెపి శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు. సమావేశంలో సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ఎ గౌస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

పిడిఎస్‌యు నిరసన

నెల్లూరు : ప్రభుత్వ గుర్తింపు లేని జూనియర్ కాలేజీలను రద్దు చేయాలి పిడిఎస్‌యు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం ప్రభుత్వ గుర్తింపు లేకుండా , ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళాశాలల ఎదుట పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆందోళన నిర్వహించింది. పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు షారుఖ్ మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు విష్ణు , వసీం, రామోజీ. చరణ్. వసీం చరణ్. ఇతరులు పాల్గొన్నారు.

భ.ని.కా.సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నగర కార్యదర్శి కాయం శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని భవన నిర్మాణ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భవన నిర్మాణ నగర కార్యదర్శి కాయం శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం కొచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటివరకు భవన నిర్మాణ కార్మికుల సంబంధించి ఎటువంటి సమస్యలు పరిష్కరించలేదన్నారు. జిల్లాలో అనేక మంది భవన నిర్మాణ కార్మికులు మృతిచెందారని తెలిపారు. వారందరికీ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి రావాల్సినటువంటి బెనిఫిట్స్ ఇంతవరకు వరకు రాలేదని, వెంటనే వీటిని జిల్లా అధికారులు అమలు పరచాలన్నారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ నగర అధ్యక్షుడు పెంచలయ్య, సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

దళితులపై చిన్నచూపు

ప్రజాశక్తి -కందుకూరు: దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి దళితుల పట్ల కక్షపూరితంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత నాలుగేళ్ల కాలంలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో దళితులపై దాడులు, దళితుల భూములు బలవంతంగా లాక్కోవడం, శిరోముండనాలు చేయించడం నిత్యకృత్యమైందన్నారు. ఏ దళిత వాడను అభివృద్ధి చేశారో, దళితులలో అర్హులైన ఏ పేదవానికి సంక్షేమ పథకాలు అందించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. దళితవాడల్లో అభివద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, కందుకూరు ఎంఎల్‌ఎగా ఇంటూరి నాగేశ్వరరావు కావాల్సిన అవసరముందన్నారు.

కృష్ణపట్నం పోర్టులో స్వచ్ఛభారత్

ప్రజాశక్తి-ముత్తుకూరు : అదాని కష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో బుధవారం గోపాలపురంలోని సివిఆర్ కాంప్లెక్స్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు.పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అదాని కష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అదాని కష్ణపట్నం పోర్ట్ అడ్మిన్ హెడ్ గజేశ్ శర్మ తెలిపారు. పోర్టు ఉద్యోగులు కార్మికుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించామన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం వలన కాలుష్య నివారణ తోపాటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అడ్మిన్ ఎజిఎం గంగా సతీష్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, వాటర్ డిపార్ట్మెంట్ అసోసియేట్ మేనేజర్ శివ, పుచ్చలపల్లి శ్రీనివాసులు, అపర్ణ, రాజేష్ యాదవ్, నాగేశ్వరరావు, పద్మావతి, గంగాధర్ రెడ్డి, డి.రామకష్ణ, బాషా, తదితరులు పాల్గొన్నారు.

19న చేనేత కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : చేనేత కార్మికులు సమస్యల పరిష్కారం కోసం, ఆప్కో స్థల పరిరక్షణ కోసం, జిఎస్ రద్దు, 11రకాల రిజర్వేషన్లు కట్టుదిట్టంగా ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదిన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానించింది. బుధవారం నగరంలోని నెల్లూరు మన హాస్పిటల్ వద్ద జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పముజుల అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకష్ణ, జాతీయ చేనేత సంక్షేమ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి, శాసనమండలి మాజీ సభ్యులు బూదాటి రాధాకష్ణయ్య ముఖ్య అథిదులుగా పాల్గొన్నారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, పముజుల శుభ కుమార్, చేనేత కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చైతన్య అధ్యక్షుడు పి హరి, జాతీయ చేనేత సంక్షేమ ఐక్య వేదిక నాయకులు డి.కోటేశ్వరరావు, కన్నా బ్రహ్మయ్య, చింత గింజల సుబ్రహ్మణ్యం, కొంగర పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

వికలాంగ మహిళకు ‘దిశ’ సాయం..!

రోజు రోజుకు పెరుగుతోన్న సాంకేతిక విప్లవం ఎంతో ఉపయోగంగా మారుతోంది. పోలీసుశాఖ దిశ యాప్‌ను రంగంలోకి తీసుకొచ్చి అందరి సెల్‌ఫోన్‌లో పెడుతున్నారు. ఇదేదో ఆషా మాషీ అని కొందరు పట్టించుకోవడం లేదు.. రాత్రి సమయంలో ఇంటికి వెళుతోన్న చెవిటి, మూగ దళిత మహిళపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారయత్నానికి ప్రయత్నం చేశారు. అటు వైపు వెళుతోన్న ఓ వ్యక్తి దిశకు ఫోన్ చేయడంతో పెద్ద ప్రమాదం నుంచి కాపాడారు. కందుకూరు పట్టణంలో జరిగింది. స్పందించిన పోలీసు అధికారులను ఎస్‌పి డాక్టర్ కె. తిరుమలేశ్వరరెడ్డి అభినందించారు..

- ఓ వ్యక్తి ఫోన్‌తో రంగంలోకి పోలీసులు
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు
- అధికారులకు ఎస్‌పి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలోని కందుకూరు పట్టణంలో కూలీ పనులు చేసుకునే 32 సంవత్సరాల దళిత మహిళ...ప్రతి రోజూ కందుకూరులో పనులు చేసుకొని పక్కన ఉన్న తమ స్వగ్రామం మాచవరంలో ఆటోలో వెళుతుంది.. నలుగురు పిల్లలను పోషించుకోడానికి కూలీ పనులు చేసుకుంటున్న ఆమెకు చెముడు, మూగ. మంగళవారం రాత్రి బందువుల కార్యక్రమానికి వెళ్లి కందుకూరు నుంచి తమ ఇంటికి తిరిగి వెళుతోంది. కందుకూరు పట్టణంలో పోలీసులు రాత్రి 9 గంటల తరువాత బందోబస్తు కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ సమయంలో కందుకూరు నుంచి నడుచుకుంటూ తమ గ్రామానికి వెళుతోంది. అదే సమయంలో రాత్రి సమయంలో గస్తీ తిరుగుతోన్న ఇద్దరు యువకులు ఖాకీ దుస్తులతో ఆమెను వెంబడించారు. అప్పుడు సమయం రాత్రి 11.30 గంటలు మరో వ్యక్తి ఆటోలో వచ్చి ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి బలవంతంగా లాకెళ్లారు. కేకలు వేయడంతో అటుగా వెళుతోన్న దామోదర్ అనే వ్యక్తి దిశకు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన కందుకూరు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఆమెను రక్షించి, క్షేమంగా ఇంటికి చేర్చారు. పోలీసు స్పందనకు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

'దిశ' యాప్‌ను ఉంచుకోండి-ఎస్‌పి

దిశ యాప్ ఉండడం వల్ల ఓ మహిళ మాన, ప్రాణాలను పోలీసులు కాపాడగలిగారని, దీనిని గుర్తించి తమ వద్ద ఉంచుకోవాలని ఎస్‌పి డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా మహిళను అత్యాచారయత్నం చేయబోయిన వాళ్ల ను దిశా యాప్ ద్వారా పట్టించిన దామోదర్ అనే వ్యక్తిని ఎస్‌పి అభినందించారు. దిశా యాప్‌నకు కాల్ చేయడం ద్వారా మూడు నిమిషాల్లో మహిళను అత్యాచారం నుంచి కాపాడి నిందితులను పట్టుకున్నామన్నారు. కందుకూరులో మూగ మహిళ తన సొంత గ్రామం మాచవరంకు బస్సు తప్పి పోవడంతో కాలినడకన నడుచుకుంటూ వెళుతుండగా రాత్రి ఆమెను అటకాయించిన కరణ్ అనే వ్యక్తి మరో ఇద్దరు దుండగులు. మొదట ఇద్దరు వ్యక్తులు ఆమెను కొంత దూరం వెంబడించగా తరవాత ఆటోలో ఇంకో వ్యక్తి వచ్చి బలవంతం గా ఆమెను ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా అదే సమయంలో అటుగా వెళుతున్న దామోదర్ అనే వ్యక్తి తన ఫోన్ లోని దిశ యాప్‌నకు 12.40 కు సమాచారం ఇచ్చారన్నారు. పోలీసు కంట్రోల్ రూం నుండి మొదట కందుకూరు సిఐ, ఎస్ఐలకు కు కాల్ రావడం వెంటనే నైట్ డ్యూటీ లో ఉన్న ఎస్ఐ, కానిస్టేబుల్, హోం గార్డ్ కేవలం 3నిమిషాల్లోనే అంటే 12.43 కు నేర స్థలానికి చేరుకోగా పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ కు చెందిన కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకుని ముగ్గురు నేరస్తుల్లో ఇద్దరిని సంఘటన స్థలంలోనే పట్టుకున్నారు. ఒక వ్యక్తి పరారయ్యారన్నారు. దీంతో అత్యవసర సమయాల్లో దిశ యాప్ అనేది తమని కాపాడుకోవడంతో పాటు ఆపదలోని ఇతరులను కూడా ఏ విధంగా కాపాడుతుంది అనేది ఈ సంఘటన ద్వారా తెలియజేస్తుందన్నారు. పోలీసు అధికారులకు ఎస్‌పి. రివార్డులు అందజేశారు.

మీడియాతో మాట్లాడుతోన్న ఎస్‌పి డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి

‘మనుబోలు’లో కలెక్టర్ విస్తృత పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు : మనుబోలు మండలంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్ విస్తృత పర్యటన జరిపారు. రాష్ట్ర స్థాయిలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన పిడూరు గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాల ప్రజా విజ్ఞప్తుల సదస్సును కలెక్టర్ సందర్శించారు. వివిధ రకాల సర్టిఫికెట్లను గ్రామస్తులకు అందించారు. అనంతరం మనుబోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. వెంకన్న పాలెంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. బద్దేవోలులో విలేజ్ హెల్త్ క్లినిక్ పరిశీలించారు. అనంతరం మనుబోలు జెడ్‌పి హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న విద్యా కానుక మండల స్టోరేజ్ పాయింటును పరిశీలించారు. మడమనూరు జెడ్‌పి హైస్కూల్లో నాడు -నేడు పనులను పరిశీలించారు. ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని ప్రభుత్వ సర్వీసుల సమాచారాన్ని వాలంటీర్ల ద్వారా సేకరించి, గ్రామం వద్దకే అధికారులు వచ్చి వారందరికీ ఒక చోటే అన్ని రకాల ప్రభుత్వ సర్టిఫికెట్లను అందించడమే సేవా వినతుల క్యాంపెయిన్ ప్రధాన లక్ష్యమన్నారు. మనుబోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మడమనూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్, హెల్త్ క్లినిక్ లను తనిఖీ చేసిన ప్రతిచోట యాప్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట డిఆర్డిఎ పిడి సాంబశివరెడ్డి, ఐసిడిఎస్ పిడి సౌజన్య, డి ఎం హెచ్ ఓ వెంకట ప్రసాద్, డీఈవో గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ ఉన్నారు.

మనుబోలు పిహెచ్‌సిలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

బాధిత కుటుంబానికి పరామర్శ

పొదలకూరు : మండలంలోని ఊట్లపాళెం గ్రామానికి చెందిన ఎం శ్రీనివాసులు తెలుగుగంగ కాలువలో పడి ఇటీవల దుర్మరణం చెందాడు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె కాకాణి పూజిత గురువారం పరామర్శించారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. తమ తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేదల పక్షపాతి అని తెలిపారు. పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన బెనిపెట్స్ త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంట వైసిపి నాయకులు వెంకట శేషయ్య, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, మద్దిరెడ్డి రమణారెడ్డి ఉన్నారు.

మహిళపై అత్యాచార యత్నం

ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు -మాచవరం రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి ఓ మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను కందుకూరు పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి పామూరు బస్టాండ్‌లో మాచవరం ఎస్‌టి కాలనీకి చెందిన ఓ మహిళ వేచి ఉంది. నేపాల్ కు చెందిన గణేష్ జోషి, కర్ణ ఆటో డ్రైవర్ ఫిరోజ్ తమ వెంట వస్తే గ్రామంలో వదిలిపెడతామని నమ్మబలికారు. వారిని నమ్మి వెళ్లిన ఆ మహిళపై అత్యాచారయత్నానికి ప్రయత్నించారు. ఆమె కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు వచ్చి పట్టుకోవటం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

భూ సర్వే పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో జరగనున్న రీ సర్వే పనులలో అత్యాధునిక డిజిటల్ డ్రోన్ సేవలను వినియోగించుకుని రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను, సచివాలయాల కార్యదర్శులను ఆదేశించారు. నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సచివాలయాల కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సర్వేయర్లు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, సచివాలయాల వార్డు అడ్మిన్, ప్లానింగ్, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని శెట్టిగుంట రోడ్డు సెంటర్‌లో అక్రమంగా గంజాయి రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న ముగ్గురి వ్యక్తులతోపాటు వారి వద్ద ఉన్న ఒక కేజీ గంజాయినని సీజ్ చేశామని నవాబుపేట సిఐ టి.వి.సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం నవాబుపేట పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దే క్రమంలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి హిమవతి పర్యవేక్షణలో , నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నగరంలో నిరంతరం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారన్నారు. ఈ క్రమంలో వారు పట్టుబడ్డారన్నారు.

ముప్వా కొండయ్యకు ‘విఎస్ఆర్’ పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఎం సీనియర్ నాయకులు, ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ ముప్వా కొండయ్యను బుధవారం కందుకూరులోని ఆయన నివాసంకు వెళ్లి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పరామర్శించారు. వయసు మీద పడటం, అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. పలు విషయాలను చర్చించారు. ఆయన వెంట రాష్ట్ర కమిటీ నాయకులు అంద్ర మాల్యాద్రి, రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ జాలా అంజయ్య, ముప్పరాజు కోటయ్య, ఎస్ఎ గౌస్ ఉన్నారు.

ముప్వాకొండయ్యతో మాట్లాడుతున్న ‘విఎస్ఆర్’

విధి నిర్వహణలో అలసత్వం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు : రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో వైద్యం కోసం వచ్చిన మహిళల పట్ల విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లు వ్యవహరించిన తీరు, సకాలంలో డాక్టర్లు స్పందించడం లేదని ప్రశ్నించిన ప్రజల పట్ల వ్యవహరించిన తీరును చిత్రీకరించిన కథనాలు కలెక్టర్ దృష్టికి వెళ్లాయి. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టర్ ఆసుపత్రి సూపరిం టిండెంట్, వైద్యులతో సమావేశం నిర్వహిం చారు. జిజిహెచ్‌లో డాక్టర్లు రోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైద్య సేవలను అందించడంలో అలసత్వం వహించిన వైద్యులు, వైద్య సిబ్బంది పై చర్యలు ఉంటాయని తెలిపారు. జి జి హెచ్ సూపరిం టిండెంట్ డాక్టర్ బి. సిద్దానాయక్, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకట ప్రసాద్ ఉన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి : జనసేన

నెల్లూరు : రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా విద్యుత్ ఛార్జీల మోత మోగిస్తుందని, ఛార్జీల మోత మోగిస్తున్న ప్రభుత్వ పాలన మాకొద్దంటూ ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. బుధవారం జనసేన జిల్లా ఉపాధ్యక్షులు సుదీర్ పత్తిపాడు,జనసైనికులతో విద్యుత్తు ఛార్జీల మోత నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ విద్యుత్తు శాఖ ఎస్‌కి వినతిపత్రం అందజేశారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి ఉన్నారు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

'తరచుగా రక్తం, ప్లాస్మా దానం చేయడం ద్వారా జీవితాన్ని పంచండి' అనేది ఈ సంవత్సరపు ప్రపంచ రక్త దాతల దినం నినాదామని రెడ్‌క్రాస్, రక్త కేంద్రం కన్వీనర్, డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. బుధవారం సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ (టీం సేవియర్స్) ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఆధునిక వైద్యరంగంలో రక్తం ఆవశ్యకత పెరిగిందని, ఆసుపత్రిలో చికిత్స పొందే పదిమందిలో ఒక్కరికి రక్తం అవసమవుతోందని పేర్కొన్నారు. అందువల్ల రక్తదాతల సంఖ్య పెరగాల్సిన అవసరముందని వివరించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ రక్తదానాన్ని ప్రోత్సాహించే స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందిస్తామన్నారు. టీం సేవియర్స్ అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ మాట్లాడుతూ ఈ వారోత్సవాల సందర్భంగా పలు అవగాహనాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ డి సుధీర్ నాయుడు, యోగ కేంద్రం కన్వీనర్ కె హరినారపరెడ్డి, టీం సేవియర్స్ ప్రణీత్, రమణ సుందర్, రాజేష్, కీర్తి, కీర్తన, సుతేష్, ప్రేక్ష, హుషల్, నవ్య, కౌసిక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మాలేపాటి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం, చెన్నాయ పాలెం గ్రామస్తులు రాసాని శీను గృహం మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయి వారి కుటుంబం నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం వారి నివాసానికి వెళ్లి, పరామర్శించారు. అక్కడినుండే అధికారులతో మాట్లాడి, వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. కుటుంబ పోషణ నిమిత్తం అవసరమైన ఆర్థికసాయాన్ని, కుటుంబ సభ్యులకు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా వీరితోపాటు టిడిపి ముఖ్య నాయకులు పర్రి రవి, అరగల కృష్ణయ్య, పంతంగి వెంకయ్య, పర్రి శ్రీనివాసులు, కారికాటి పోలయ్య, అరగల వినోద్, తిరుపతి, ఉప్పల శ్రీను, ఉప్పల వెంకటరమణయ్య, తదితరులు ఉన్నారు.

సర్వేయర్‌కు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి-దగదర్తి : మండల రెవెన్యూ సర్వేయర్ శివ బదిలీ అవ్వడంతో బుధవారం రెవెన్యూ అధికారులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ సర్వేరు విధులు నిర్వహిస్తున్న ఉండక సర్వేరు పదోన్నతి రావడంతో ఇటీవల బదిలీల కారణంగా పలనాడు జిల్లా మాచవరం మండలానికి బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ చెంచయ్య, రీసర్వే డిఐ రాము, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ కుమారి, ఆర్ఐ వెంకటేశ్వర్లు, సచివాలయం సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : శ్రీ సాయి చారిటబుట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ (యుఎస్ఎ) వారి సహకారంతో బుధవారం 3వ వార్డులో నివసిస్తున్న వరలక్ష్మమ్మ అనే వృద్ధ, ఒంటరి, చెవిటి మహిళకు నిత్యావసర సరుకులు, సుమారు 6 నెలలకుపైగా నిత్యావసర సరుకులు, రూ.10వేలు విలువచేసే ప్రొవిజన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 3వ వార్డు ఇన్‌ఛార్జి సన్నిబోయిన నారాయణ అందజేశారు. ఎక్కడో అమెరికాలో ఉంటూ కూడా ఇండియాలో ఉన్న పేదవారికి సహాయం చేయడం చాలా గర్వంగా ఉందని, మీరు చేస్తున్న కార్యక్రమాలను, తమను ఆదర్శంగా అందరూ తీసుకోగలిగితే, కొంత మందికి అయినా సహాయం చేసిన వారవుతామన్నారు. కార్యక్రమంలో సన్నిబోయిన నారాయణ, శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు మాధవి, రవణమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-సంగం : సంగంలోని శ్రీ కామాక్షి దేవి సమేతా సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అధికారులు ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో 8 నెలల పాటు భక్తులు స్వామి వార్లకు సమర్పించిన కానుకలను సిబ్బంది లెక్కించారు. ఆ మేరకు ఆలయ హుండీలో భక్తులు 2 లక్షల 13 వేల రూపాయలను కానుకలుగా సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పెంచల వరప్రసాద్ తెలిపారు. నగదును బ్యాంక్‌లో డిపాజిట్ చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవదాయ ఇన్‌స్పెక్టర్ సుదీర్, ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు 7న జాతీయ ఒబిసి మహాసభ

ప్రజాశక్తి-కావలి : చట్టసభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, బిసిలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని, వెంటనే కులగణన చేపట్టాలని అనేక తీర్మానాలతో ఆగస్టు 7న తిరుపతి నగరంలో జాతీయ ఒబిసి మహాసభ జరుపుతున్నట్లు బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు, రాష్ట్ర యువత అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రలలో బిసిల సమస్యలపై ఎబిసి వర్గీకరణ కులగణన చేయాలంటే అనేక మహాసభలు నిర్వహించామన్నారు. బిసిల సమస్యలపై రాజకీయ రిజర్వేషన్లపై ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర కూడా ధర్నాలు చేయడం జరిగిందన్నారు. దేశానికి ప్రధానమంత్రి బిసి అయినా బిసిలకు చేసిందేమి లేదన్నారు. అనేక పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటుందే తప్ప చేసింది ఏమిలేదన్నారు. కులగణన చేపడితే బిసిల హక్కుల కోసం పోరటం ఎక్కువ అవుతుందని తొక్కిపెట్టారన్నారు. బిసి కార్పొరేషన్‌లు పెట్టి నిధులు, విధులు లేకుండా జగన్మోహన్ రెడ్డి బిసిలకు అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో బిసిలకు రాబోయే ఎన్నికల్లో మా దామాషా ప్రకారం 75 సీట్లు పైన కేటాయించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో నిర్వహించే ఒబిసి జాతీయ మహాసభకు తరలి రావాలని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిస్తున్నామన్నారు. బిసి సంక్షేమ సంఘ వైస్ ప్రెసిడెంట్ గుర్రం ద్వారకా శ్రీను, జిల్లా అధ్యక్షుడు పలమాల శ్రీహరి, యూత్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, కావలి పట్టణ అధ్యక్షుడు ఉప్పాల లక్ష్మీప్రసాద్, గౌడ సంఘం అద్యక్షుడు మోర్ల సురేష్‌బాబు, తదితరులున్నారు.

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని కమ్మవారిపాలెం సచివాలయం పరిధిలోని ఎస్‌టిలకు పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలను పిల్లల తల్లిదండ్రుల వారి ఇంటి దగ్గరకు వెళ్లి అర్హులైన పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలను వారికి అందజేశారు. జిల్లా కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని వారిని సచివాలయంలో గుర్తించి వారికి ధృవీకరణ పత్రాలను అందజేయాలని ఉద్దేశంతో కమ్మవారిపాలెం పంచాయతీ కార్యదర్శి ఎఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్ పిల్లల పుట్టిన తేదీ ధ్రువపత్రాలను పిల్లల తల్లిదండ్రుల వారి ఇంటి వద్దకే వెళ్లి జనన ధ్రువపత్రాలను అందజేశారు.

ఆలయ పున:ప్రతిష్ఠోత్సవాలు

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని నాయుడుపాలెం మారం రెడ్డి శేషారెడ్డి లక్ష్మీకాంతమ్మల జ్ఞాపకార్థం మారం రెడ్డి నరసింహారెడ్డి సొంత నిధులతో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో గురువారం నుంచి పునః ప్రతిష్ఠోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ప్రతిష్ట కుంభ దర్శనం సర్వదర్శనాలు జరుగుతాయని నిర్వాహకులు నరసింహారెడ్డి తెలిపారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-కొడవలూరు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా కొడవలూరు గ్రంథాలయంలో చిన్నారులకు బుధవారం చిత్రలేఖ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రరీ ఎన్ కె రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా శిబిరానికి రావడం వల్ల వారిలోని ప్రతిభ ఎంతగానో మెరుగుపడిందన్నారు. శిబిరం ఆరంభం సమయంలో చిత్రలేఖనం పోటీలు పాల్గొన్న విద్యార్థులు మరల బుధవారం జరిగిన పోటీలలో అబ్బుర పరిచే ప్రతిభ కనబరిచారన్నారు. ముగింపు సందర్భంగా బహుమతులు ప్రదానం ఉంటుందని వివరించారు

కోటి కుంకుమార్చన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం 2023 జూలై 19 నుండి 29 వరకు దాతలు సహకారంతో కోటి కుంకుమార్చన మహాయజ్ఞం కార్యక్రమం కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సహాయ సహకారంతో నిర్వహిస్తారని దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులున్నారు.

శిథిలావస్థలో బ్రిటీష్ కాలంనాటి వంతెనలు

- అధికారులు స్పందించాలని వినతి

ప్రజాశక్తి-అల్లూరు

శిథిలావస్థలో బ్రిటీష్ కాలం నాటి వంతెన

మండలంలోని పైడేరు సమీపంలో ఉన్న బ్రిటీష్ కాలపు వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వాహన చోదకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందని బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. బ్రిటీష్ కాలంనాటి బ్రిడ్జీ ఏ క్షణంలో అయినా కూలిపోవచ్చని పలువురు వాపోతున్నారు. ఇప్పటికే అధికంగా గోతులు ఏర్పడ్డాయని రాత్రి సమయాలలో మార్జిన్ అర్థం కాక నానా అవస్థలు పడుతున్నామన్నారు. ఆర్ అండ్ బి అధికారులు రెండు కొత్త వంతెనల నిర్మాణానికి శ్రీకారం చుట్టి గ్రావెల్‌తో కొంత మేర రోడ్డును వేశారు. కాగా ఉన్నట్టుండి అర్ధాంతరంగా పనులు ఆగిపోవడం చాలా బాధాకరమని ప్రజలు తెలియజేస్తున్నారు. కనీసం భూమిలో పిల్లర్ల నిర్మాణం జరిగి ఉంటే బాగుండేదని తెలుపుతున్నారు. ఇప్పటికే ఇస్కపల్లి - కొడవలూరు రోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆ మార్గంలో ప్రయాణించాలంటే హడలుతున్నారు. అధికంగా గోతులు ఉన్న కారణంగా అనేకమంది ప్రమాదవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడుతున్నారు. వేసవికాలంలో శరవేగంగా వంతెన పనులు జరిగి ఉంటే పూర్తి దశకు చేరుకునేదని వెల్లడించారు. వర్షాకాలంలో పనులు ముందుకు సాగమని ఇది అధికారులు ప్రధానంగా గమనించాలన్నారు. ప్రధానంగా ఈ వంతెనపై ధాన్యం, ఉప్పు లోడుతో భారీగా వాహనాలు నిత్యం సంచరిస్తూ ఉంటాయని అధికారులు సత్వరమే స్పందించి వంతెన పనులు చేపట్టాలని కోరుతున్నారు.

రాహుల్ గాంధీపై కక్ష సాధింపు తగదు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కక్ష సాధింపునకు నిరసన చేపడుతూ అవగాహన కల్పించారు. మండలంలోని ముదివర్తిపాలెం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ పల్లంరెడ్డి యశోదర పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి రాహుల్ గాంధీని ఆహ్వానిస్తూ ఉండే స్టిక్కర్లను ఇళ్లకు ఆతికిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జోడో యాత్ర ముగిసిన వెంటనే తమ నాయకులు రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపుగా ఎంపి పదవి నుంచి తొలగించి, ఉన్నపలంగా ఇంటి నుంచి పంపీవేయడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఆదానికి తాకట్టు

నిరసన చేపడుతున్న కాంగ్రెస్ మహిళ నాయకులు

పెట్టారని ఆమె తెలిపారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే ప్రజలు స్పందించి మోడీ ప్రభుత్వాన్ని నీలదీయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ సమస్య కాదని ఇది మన భవిష్యత్ తరాలకు సంబంధించిన సమస్య అని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట పొలాలకు పుష్కలంగా సాగునీరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సోమశిల జలాశయం నుండి రెండో కారుకు సాగునీరు విడుదల చేసామని అదే క్రమంలో ఆత్మకూరు తూర్పు పొలాలకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందించేందుకు పంపింగ్ స్కీము మరమ్మతులు పూర్తి చేసినట్లు ఆత్మకూరు డివిజన్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గత కొద్దిరోజులుగా మండలంలోని కనుపూరుపల్లి వద్ద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పంపింగ్ స్కీం మరమ్మతులు పూర్తి చేసినట్లు బుధవారం నీటిని విడుదల చేసినట్లు పైపుల ద్వారా సాగిన నీరు ఆత్మకూరు పట్టణంలో బట్టేపోడు మార్గంలో పంట కాలువలో విడుదలైనట్లు తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో విలేకరులతో వివరించారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో సర్వతో వంటకాలువ పెద్దిరెడ్డి కాలువ తదితర కాలువల పూడికతీత పనులు యంత్ర సహాయంతో వారం రోజులుగా చేయించినట్లు ఈఈ వివరించారు. రైతులు నీటిని వృథా చేయకుండా సహకరించుకుంటూ రెండవ కారు పట్టించుకోవాలని ఆయన సూచించారు. స్కీం నుంచి నీరు విడుదల కావడంతో రైతులు ఎంఎల్ఎ ఇఇలకు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రోన్ కెమెరాతో భూ రీసర్వే

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూసర్వే ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద భూముల రీసర్వే డ్రోన్ల ద్వారా చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో డ్రోన్ల సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సంబంధిత సాంకేతిక సిబ్బంది సచివాలయ ఉద్యోగులు రోడ్లు సర్వేను కమిషన్కు వివరించారు. భూముల సర్వే దశాబ్దాల అనంతరం జరుగుతుందని పలు భూ సమస్యలు పరిష్కరించబడతాయని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖాసీం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని గొల్లపల్లి ఎస్‌టి కాలనీ బస్టాండ్ కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ధ్వంసం చేశారు. బుధవారం తలకాయ చేతులు లేకుండా ఉండడం చూసి ఆశ్చర్యపోయారు. ఆ పార్టీ నాయకులు వరికుంటపాడు పోలీస్ స్టేషన్లో వైసిపి నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని దుత్తలూరు ఎస్ఐ ప్రభాకర్ పరిశీలించారు. జరిగిన తీరుపై వివరాలు తెలుసుకుంటున్నారు.

పిఎన్‌పల్లిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-మర్రిపాడు

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ కరుణకుమారి

మండలంలోని పడమటి నాయుడుపల్లిలో సోమశిల హైలెవెల్ కెనాల్ ముంపునకు గురైన భూములకు సంబంధించి ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామస్తులు పట్టాభూములు, ప్రభుత్వ భూములకు సంబంధించి రైతులు తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. అలాగే భూములు రైతుల పేరుతో కంప్యూటర్ అడంగల్‌లో నమోదై మృతి చెందితే కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రాలను అందజేసి చేర్పులు మార్పులు చేసుకోవాలని ఆర్‌డిఒ రైతులకు సూచించారు. అన్నదమ్ములు ఉన్నచో పారీకత్తులు వ్రాయించుకొని వారి దగ్గర వివరణ తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం రైతుల నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఆనందరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, విఆర్‌ఒలు ఖలీల్, రమణ సర్పంచ్ జయమ్మ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

అధికారులతో మాట్లాడుతున్న జెసి కూర్మానాథ్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు పాలెం వద్ద వైఎస్ఆర్ జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లను పిడి నరసింహ, డిఇ నటరాజ్‌లతో కలిసి జెసి రోణంకి కూర్మానాథ్ బుధవారం పరిశీలించారు. వెంటనే లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న ఇల్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారందరికీ ఇల్లు నిర్మించేందుకు జగనన్న కాలనీలో స్థలాలు కేటాయించి ఆర్థిక సహాయం అందించి ఇల్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో అధికారులు బాధ్యత వహించాలన్నారు మెప్మా సిబ్బంది లబ్ధిదారులైన గృహాల మహిళలతో మాట్లాడి వారికి బ్యాంకు ద్వారా రూ.35000 రుణం అందించడంలో చూపాలన్నారు. ఇప్పటికే రుణాలు పొందిన వారి వివరాలను మెప్మా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరావు, ఆర్ఐ ఖాసిం, మెప్మా సిఎంఎం మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ వినీత్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు వైద్యులు డాక్టర్ అవుల వినీత్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు కావలికి దక్కడం అభినందనీయమని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంఎల్ఎ నివాసంలో కలిసి ఈ మేరకు వినీత్ రాష్ట్రస్థాయి అవార్డు దక్కిన వైనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక మంచి ఆశయంతో పశుపోషకులకు నేరుగా వారి వద్దకే పశువైద్యం అందేవిధంగా ఈ సంచార పశు వైద్య సేవలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఈ సేవలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం పేదలకు వరం కాగా, ప్రస్తుతం జగన్‌మోహన్ రెడ్డి సంచార వైద్య సేవలు అందే విధంగా ఈ సేవలు పశుపోషకులకు వరం లాంటిదన్నారు. ఈ వైద్యులు డాక్టర్ వినీత్ సేవలు ప్రవేశ పెట్టినప్పటి నుండి జిల్లా స్థాయిలో పలుమార్లు ప్రధమ స్థానం దక్కగా, ఏడాదిలో చేసిన సేవల్లో ప్రధమ స్థానం శుభ పరిణామమని కొనియాడారు. ప్రభుత్వ ఆశయం విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసిన వినీత్ లాంటి వారికి అవార్డులు దక్కుతాయని ప్రశంసించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని కావలికి ఇంకా మరిన్ని అవార్డులు దక్కాలని ఆకాంక్షించారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ప్రజాశక్తి-మర్రిపాడు

నిత్యం పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానం పెంపొంది పురోగతి సాధించవచ్చని ఇన్‌ఛార్జి గ్రంథాలయ అధికారి నారాయణరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో శిక్షణా శిబిరాలకు హాజరైన విద్యార్థులతో తెలుగు పుస్తకాలు కథనం చేయించారు. అనంతరం విద్యార్థులకు సులభ పద్ధతిలో తెలుగు పదాలు రాయడం, చదవడం సంక్షిప్తపదాలకు పూర్తి అర్థ వివరణ, దేశంలోని ముఖ్య నగరాలపై అవగాన కల్పించారు.

విద్యా కానుక పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న విద్యా కానుకలను బుధవారం నుండి మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేసినట్లు ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో మండల జగనన్న విద్యా కానుక పంపిణీ వాహనాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జగనన్న విద్యా కానుకకు సంబంధించి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, బూట్లు సాక్సులు, బెల్టు, యూనిఫారం, అన్ని జగనన్న విద్యా కానుక వస్తువులను ప్రతి పాఠశాలకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని తూర్పు గోగులపల్లి సచివాలయంలో బుధవారం ఎంపిడిఒ శ్రీదేవి పరిశీలించారు. సచివాలయ సిబ్బంది రిజిస్టర్లు, యూనిఫారంలు, వలంటీర్ల బయోమెట్రిక్ అటెండెన్స్ సచివాలయ పోస్టర్లకు సంబంధించి అనేక విషయాలను సిబ్బందికి ఆమె వెల్లడించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ వైఎస్ఆర్ బీమా పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై సంబంధించి వేగవంతంగా 2 రోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరారు. అనంతరం మానికల శేషమ్మ అనే బాలికకు జన్మదిన ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేట గాజులవారి వీధిలో రాబడిన సమాచారం మేరకు ఆత్మకూరు ఎస్ఐ శివశంకరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేష్, స్టేషన్ కానిస్టేబుల్స్‌తో కలిసి పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. 9మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.4,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. 15 రోజులు వ్యవధిలో ఇదే ప్రాంతంలో రెండవసారి పేకాట రాయుళ్ల పట్టుబడిన విశేషం. అసాంఘిక కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తామని ఇటువంటి కార్యక్రమాల సమాచారాన్ని పోలీసులకు ఇవ్వవలసిందిగా ఎస్ఐ శివశంకరరావు తెలిపారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-దగదర్తి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం 124వ రోజుకు చేరింది. మండల పరిధిలోని చెన్నూరు పంచాయతీ ఎస్‌సి కాలనీ చెన్నూరు పంచాయతీలో కావలి నియోజకవర్గం శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక నాయకుడని కొనియాడారు. ప్రజల వద్దకే పాలనని నినాదంతో గ్రామాల్లో సచివాలయం వ్యవస్థను తీసుకుని వచ్చానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తాళ్లూరు వెంకట ప్రసాద్ నాయుడు, పోలీస్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ పి.అనిల్ రెడ్డి, వైసిపి మండల యూత్ అధ్యక్షుడు మహేష్ నాయుడు, పెద్దపుత్తేడు వైసిపి నాయకులు పెనుమలి వివేక్ రెడ్డి, గ్రామ సర్పంచి, ఎంపిటిసి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మనప్రభుత్వం 145వ రోజు

ప్రజాశక్తి-విడవలూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశానుసారం మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు గురుంచి ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ కోవూరు నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 145వ రోజుకు చేరింది. ముదివర్తి పంచాయతీ పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాల కరపత్రాలు అందజేసి ఈ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురుంచి వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు గ్రామపెద్ద కొండూరు వెంకటసుబ్బారెడ్డి, కొండూరు లక్ష్మీనారాయణరెడ్డి, భానురెడ్డి, విజయరామిరెడ్డి, నవీన్‌రెడ్డి, పుండ్ల అచ్యుత్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేలు అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం

సీతారామపురం గ్రామానికి చెందిన కాశిపోగు ఓబులేశు, మరియరోజమ్మల కుమార్తె ప్రమీలారాణి పెళ్లి వేడుకకు రావాలని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌కు ఆహ్వానించగా, బుధవారం మండల కాకర్ల ట్రస్ట్ సభ్యుల ద్వారా పంచాయతీ సర్పంచ్ కొడవటికంటే భాగ్యమ్మ చేతులమీదుగా పెండ్లి కానుకగా రూ.10 వేలను పెండ్లి కుమార్తెకు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ మండల కో ఆర్డినేటర్ సుమన్, సభ్యులు తిరుపయ్య,కన్నా, బుజ్జి, కరునకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ కరుణకుమారి

హైవే రోడ్డు భూముల పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని నేలటూరు నుంచి కుర్రపల్లి వరకు హైవే రోడ్డు నిర్మాణం కోసం సేకరించిన భూములను బుధవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు భూముల పనులు ఆగివున్నాయని హైవే రోడ్డు నిర్మాణం కోసం కుర్ర పల్లి నుండి నేలటూరు గ్రామం వరకు 25 మంది రైతుల నుంచి 8 ఎకరాల 88 సెంట్లు భూమిని ప్రభుత్వం సేకరించిందన్నారు. ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ఉండగా అందులో భాగంగా వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించామన్నారు. సచివాలయం బిట్ 1, 3 ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయం రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య కళానిలయం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం తుఫాన్ నగర్లో సంయుక్త నృత్య కళానిలయాన్ని బుధవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర కుమార్తె లిఖిత నేడు సంయుక్త నృత్య కళా నిలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. లిఖితకు తన ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. త్వరలోనే సంయుక్త నృత్య కళా నిలయానికి అవసరమైన స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంయుక్త నృత్య కళా నిలయం శిక్షణా ట్రైనర్ గంగపట్నం.లిఖిత, డాక్టర్ బెజవాడ రవికుమార్, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, డ్యాన్స్ మాస్టర్ ముత్తంశెట్టి. ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ కనుపర్తి రాజశేఖర్, పేరం.వెంకటేశ్వర్లు, తిరువీధి.ప్రసాద్, స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ భాషా, ఉపాధ్యాయురాలు జి.కళ్యాణి, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజిత్ బాబు, మీకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రాయపాటి.దిలీఫ్ కుమార్, లెక్చరర్ పి వి సాయి తేజ, శ్రీ చైతన్య కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SARABU SUNEEL KUMAR** (Old Name) Resident of D.No. 6-3-67, Singaraju Vari Veedhi, Opp. Water Tank, Pappula Street, Stonehousepet, Nellore, SPSR Nellore dt, (A.P) do hereby change my name to

SARABU VENKATA SUNIL KUMAR
(New Name)
S/o SARABU RAMAIAH

IV SSC
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
O.P.No. 5183 OF 2022

Gali Mallikarjuna Naidu ... Petitioner
-Vs-
1. M.Vinod Kumar
2. Bharti Axa General Insurance Co, Ltd., ... Respondents

Notice

To,
R1. **M.Vinod Kumar,** 11-97/3D, Katton mill, Gollavani Guntta (other), Tirupathi Urban, Chittoor, Andhra Pradesh-517501.

Please take notice that the above **OP.No.5183 of 2022** is posted for your appearance on **20-07-2023 at about 10.30 A.M.** Please be present before the above said Court on that day, failing which the matter will be decided in your absence.

R. Dhayalan, B.A., B.L.,
Counsel for Petitioner
Chennai.

SPL I SCC
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
O.P.No. 4289 OF 2022

Chaitanya ... Petitioner
-Vs-
1. Vakati Varshith Kumar
2. IFFCO Tokio General Insurance Co, Ltd., ... Respondents

Notice

To,
R1. **Vakati Varshith Kumar,** No.1-1-259/7, Bharath Nagar, Naidupeta, Nellore, Andhra Pradesh-524126.

Please take notice that the above **OP.No.4289 of 2022** is posted for your appearance on **25-07-2023 at about 10.30 A.M.** Please be present before the above said Court on that day, failing which the matter will be decided in your absence.

R. Dhayalan, B.A., B.L.,
Counsel for Petitioner
Chennai.

II SCC
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
O.P.No. 5161 OF 2022

Makala Venkateswarlu (Minor) rep his Mother & **N.F. Makala Mamatha** ... Petitioner
-Vs-
1. Sana Kondappa
2. Shriram General Insurance Co, Ltd., ... Respondents

Notice

To,
R1. **Sana Kondappa,** 4-315/7, Sannidi Street, Srikalahasti, Andhra Pradesh-517644.

Please take notice that the above **OP.No.5161 of 2022** is posted for your appearance on **05-08-2023 at about 10.30 A.M.** Please be present before the above said Court on that day, failing which the matter will be decided in your absence.

R. Dhayalan, B.A., B.L.,
Counsel for Petitioner
Chennai.